సమస్యలుంటే సాక్షికి చెప్పండి
మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను మా ప్రతినిధి ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి
91829 05602
నంబర్‌లో సంప్రదించండి

వైఎస్సార్‌సీపీ వైపే ప్రజలు

- వారి మన్ననలు మెండుగా ఉన్నాయి
- జగన్ ప్రభుత్వంలో మహిళలకు ఉద్యోగావకాశాలు
- 'ఉత్తర' ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు


51వ వార్డులో ఎన్నికల ప్రచారంలో నినాదాలు చేస్తున్న పార్టీ నాయకులు, స్థానికులతో కె.కె.రాజు


50వ వార్డులో స్థానికులను ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ తదితరులు


45వ వార్డు ప్రశాంతినగర్‌లో ప్రచారం చేస్తున్న కంపా హనోకు, పైడి రమణ, పార్టీ శ్రేణులు


తాటిచెట్లపాలెంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ 55వ వార్డు నాయకులు

మర్రిపాలెం: ప్రజల మన్ననలు, దీవెనలు తమపై మెండుగా ఉన్నాయని వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు రాజు అన్నారు. 51వ వార్డు గాంధీనగర్, చిట్టిబాబు కాలనీ పరిసర ప్రాంతాల్లో కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే ప్రజల మన్ననలు, ఆశీర్వాదాలు వైఎస్సార్‌సీపీపై ఉన్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రానున్న రోజుల్లో నిరక్షరాస్యులైన మహిళలకు ఉపాధి కలిగించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొత్తగా రాబోతున్న కంపెనీల్లో వారికి తగ్గ ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నారని, దీనివల్ల అనేక మంది మహిళలకు ఆర్థిక భరోసా చేకూరుతుందని చెప్పారు. వైఎస్ జగన్ ప్రభుత్వం అందించిన సంక్షేమం, చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. అడుగడుగునా కె.కె.రాజుకు స్థానిక మహిళలు హారతులు పట్టారు. తీవ్రమైన ఎండలో ప్రచారం చేస్తున్న ఆయనకు మహిళలు మజ్జిగ అందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు పైడి శ్రీనివాసరావు, దిడ్డి రమేష్, జేసీఎస్ మండల కన్వీనర్ అమర్‌రెడ్డి, 51వ వార్డు నాయకులు బి.తిరుమలరావు, రాణి, రత్నం, దమయంతి, ధర్మవతి, శైలేష్, రాయుడు శ్రీను, రాజేశ్వరరావు, రాజంరాజు, పైడి ప్రతాప్, వై.వరలక్ష్మి, కొండలరావు, లక్ష్మి, నాగలక్ష్మి, పొన్నాడ అప్పారావు, వరహాలరాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమం చూసి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ కోరారు. వార్డులో మంగళవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ జగనన్న బలపరిచిన వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. మాధవధార రామాలయం వీధి పరిసర ప్రాంతాల్లో ప్రచారం కొనసాగించి, ప్రజలతో మాట్లాడుతూ వార్డులో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. కె.కె.రాజు చొరవతోనే అభివృద్ధి శరవేగంగా చేయగలిగామన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజా నాయకుడు కె.కె.రాజు

సీతంపేట: వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజుకు మద్దతుగా 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ మంగళవారం సాయంత్రం 76వ బూత్ పరిధి నరేంద్రనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచారు. గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఉషశ్రీ మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన గంటా శ్రీనివాసరావు ఏనాడు ప్రజలను పట్టించుకోలేదని, స్వల్ప ఓట్లతో ఓడినప్పటికీ కె.కె.రాజు నాటి నుంచి నేటి వరకు ప్రజలకు అందుబాటులో ఉండి సుమారు రూ.435 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. 43వ వార్డులో సుమారు 6.5 కోట్లతో రోడ్లు, డ్రెయిన్లు, ఆరోగ్య కేంద్రం ఏర్పాటు, స్కూల్ అభివృద్ధి, బ్రిడ్జి కల్వర్టులు, శ్రీనివాసనగర్‌కు రోడ్ కనెక్టివిటీ వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేయించారని తెలిపారు. ప్రజల కోసం శ్రమించే కె.కె.రాజును ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత మేలు జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా కె.కె.రాజును, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు. ప్రచారంలో రవీంద్రనాథ్ ఠాగూర్, బైర వెంకట్, రాజు, వల్లి, సిర్రా లక్ష్మణ్, ఖాదర్, పద్మాశేఖర్, సూర్యారావు, రాణి, రమ, సింహాచలమ్మ, ప్రశాంత్,రాజు, రాజి, పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు


కె.కె.రాజుకు ఓటేయమని అవ్వకు కరపత్రం అందిస్తున్న కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 45వ వార్డు గణేష్‌నగర్, తారకరామానగర్, గురునాథరావు కాలనీ, రామచంద్రనగర్, ప్రిన్స్ అపార్ట్‌మెంట్స్, వీరా టవర్స్, ప్రశాంతినగర్,లక్ష్మీనారాయణపురం 1, 2, వాసుదేవనగర్ పరిసర ప్రాంతాల్లో డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కంపా హనోకు ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లుగా నిత్యం ప్రజలతో మమేకమైన కె.కె.రాజును ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీని విశాఖ ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. దేశంలో మరే ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమం, అభివృద్ధి చేస్తున్న జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకుని సంక్షేమ పాలన కొనసాగేలా చూడాలని ప్రజలను కోరారు. పార్టీ వార్డు అధ్యక్షుడు పైడి రమణ, ప్రవీణ్‌రాజు, సీనియర్ నాయకులు, బూత్ కన్వీనర్లు, పార్టీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

'ఫ్యాన్'కు ఓటేయాలని ప్రచారం

జీవీఎంసీ 55వ వార్డు రెడ్డి తాటిచెట్లపాలెం పరిసర ప్రాంతాల్లో బొడ్డేటి గంగామహేష్ ఆధ్వర్యంలో మంగళవారం కార్పొరేటర్ కె.వి.ఎన్.శశికళతో కలిసి వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఉత్తర నియోజవకర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి మళ్లీ జగనన్న సంక్షేమ పాలన కొనసాగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దుప్పలపూడి శ్రీనివాసరావు, కె.పి.రత్నాకర్, శ్యాంకుమార్‌రెడ్డి, ఆళ్ల గోపి, సిద్ధార్థ, లక్ష్మి, వై.శ్రీనివాసరెడ్డి, జి.శ్రీనివాసరెడ్డి, జి.గోవింద, బద్రీ, ఎండీ గౌస్, సురేష్, దాసు, శివారెడ్డి, ప్రసాదరెడ్డి, వర, సంతోష్, రవి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. .

బొత్స ఝాన్సీ, కె.కె.రాజులను గెలిపిద్దాం

కంచరపాలెం: వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజులను అఖండ మెజారిటీతో గెలిపించుకుందామని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ పిలుపునిచ్చారు. 46వ వార్డు కైలాసపురం శాంతినగర్ కొండవాలు ప్రాంతాల్లో ఆయన నేతృత్వంలో మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు.


శాంతినగర్ కొండవాలులో ఓటు అభ్యర్థిస్తున్న డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్

క్లుప్తంగా

నటులకు ఆదర్శం చార్లీ చాప్లిన్


చార్లీ చాప్లిన్‌కు నివాళులర్పిస్తున్న ఫిల్మ్ సొసైటీ ప్రతినిధులు

సీతంపేట: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హాస్య నటుడు, దర్శకుడు, నిర్మాత చార్లీ చాప్లిన్ జయంతి వేడుకలు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో నిర్వహించారు. అతిథులు మేడా మస్తాన్‌రెడ్డి, ఇమంది ఈశ్వరరావు, సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు చార్లీ చాప్లిన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రకాశరావు మాట్లాడుతూ చాప్లిన్ జీవిత విశేషాలను ఈ తరానికి తెలియజేయాలని ప్రతి ఏటా జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చాప్లిన్‌ను నటులు, కళాకారులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం చాప్లిన్ చిత్రాల డాక్యుమెంటరీని ప్రదర్శించారు. కార్యక్రమంలో చిన్నారావు, హుస్సేన్, చాట్ల బాబూరావు రెడ్డి, బాబ్జి, సుధాకర్, ప్రభు, అనూరాధ, సత్యమూర్తి పాల్గొన్నారు.

ఆర్పీఐ మేనిఫెస్టో విడుదల

సీతంపేట: అంబేద్కర్ స్థాపించిన భారత రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్పీఐ-అంబేద్కర్) తరఫున రానున్న ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులకు బీ ఫారాలు అందజేశారు. స్థానిక అంబేడ్కర్ భవన్‌లో మంగళవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పిట్టా వరప్రసాద్ చేతుల మీదుగా ముందుగా పార్టీ మేనిఫెస్టో విడుదల చేసి, బీ ఫారాలు అందించారు. విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా కొంగరపు గణపతికి, అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా బత్తుల గౌతంబాబు, కాకినాడ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ వినోద్, దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆకుల మాలతి, భీమిలి స్థానానికి రాట్ల హరిబాబు, ఉత్తర అభ్యర్థిగా జి.సంపత్‌కుమార్‌లు పోటీ చేయనున్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు బి.కల్యాణరావు, బి.జె.రావు పాల్గొన్నారు.

వృత్తి విద్యా కోర్సుల్లో ఉచిత శిక్షణ


కార్యవర్గ సమావేశంలో మళ్ల వెంకటరావు, అనుబంధ సంఘాల ప్రతినిధులు

సీతంపేట: మదర్ ఇండియా వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ మళ్ల వెంకటరావు అధ్యక్షతన అక్కయ్యపాలెంలోని సంస్థ కార్యాలయంలో మంగళవారం కార్యవర్గ సమావేశం జరిగింది. విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ట్రస్ట్ అనుబంధ సంఘాల ప్రతినిధులు మార్కండేయ పద్మశాలి సంఘం, పోర్టు కార్మిక నాయకులు, పూల్ కలాశీల నాయకులు హాజరయ్యారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మేలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని, వృత్తి విద్యా కోర్సులు, టైలరింగ్, సంగీతంలో ఉచిత శిక్షణ ఇవ్వాలని తీర్మానించారు. రానున్న ఎన్నికల్లో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న విషయంపై అభిప్రాయాలు సేకరించారు. సంగీత శిక్షణకు టి.ఎల్.ప్రసాద్, టైలరింగ్‌కు సంబంధించి అంజలి శ్రీనివాస్, వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణకు మళ్ల లక్ష్మీ వెంకటరావు, రేణుక, అరుణకుమారి సంసిద్ధత వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలు సంఘాల ప్రతినిధులు రవి, ప్రభాకర్ రావు, బండి వెంకటేశ్వరరావు, రాంబాబు, ఎం.వి.కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

అధ్యాపకులకు శిక్షణ

దాబాగార్డెన్స్: విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నోడల్ రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు సింగిల్ మేజర్ సబ్జెక్ట్స్‌పై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించి ఎకనామిక్స్ అధ్యాపకులు హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మంజుల మాట్లాడుతూ 2023 విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ విద్యార్థులకు సింగిల్ మేజర్ సిస్టం ప్రవేశపెట్టారని, ఈ నెల 22 వరకు వీటిపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు.

జగన్‌తోనే నాయీ బ్రహ్మణులకు న్యాయం


నాయీ బ్రహ్మణుల సమావేశంలో మాట్లాడుతున్న ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

సీతమ్మధార: మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజును గెలిపించుకుంటామని నియోజకవర్గంలోని నాయీ బ్రహ్మణులు మద్దతు పలికారు. బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని ఉత్తర పార్టీ కార్యాలయంలో మంగళవారం నాయీ బ్రహ్మణులు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీతోనే నాయీ బ్రహ్మణులకు న్యాయం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు అందించారని తెలిపారు. వలంటీర్-సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజాదారణ పొందుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కె.కె.రాజు కోరారు. కార్యక్రమంలో ఉత్తర ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, బాణాల శ్రీనివాసరావు, నాయీ బ్రహ్మణుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఆరిపాక పెంటారావు, కో-ఆప్షన్ సభ్యుడు సేనాపతి అప్పారావు, పార్టీ సీనియర్ నాయకుడు జి.వి.రవిరాజు, జిల్లా యువిజన విభాగం అధ్యక్షుడు ఆళ్ల శివగణేష్, డైరెక్టర్ నూకరాజు, నగర ప్రెసిడెంట్ ఎ.సుబ్బారావు, బొగ్గు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అందరి లక్ష్యం.. వైఎస్సార్‌సీపీ విజయం


వార్డు పరిశీలకులకు సూచనలిస్తున్న ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు

సీతమ్మధార: మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పార్టీ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు పిలుపునిచ్చారు. బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ ఉత్తర కార్యాలయంలో మంగళవారం వార్డు ఎన్నికల పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన వార్డుల్లో ప్రచారం నిర్వహించి వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని, కె.కె.రాజుని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు భరణికాన రామారావు, బులుసు జగదీష్, రేవతిరావు, ఆయా వార్డుల ఎన్నికల పరిశీలకులు పాల్గొన్నారు.

15 మంది వలంటీర్ల రాజీనామా

- ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజుకు మద్దతు


వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజుకు మద్దతు తెలుపుతున్న వలంటీర్లు

సీతమ్మధార: జీవీఎంసీ 43వ వార్డుకు చెందిన 15 మంది వలంటీర్లు తమ విధులకు రాజీనామా చేశారు. ఈమేరకు మంగళవారం బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు వారంతా కలిసి మద్దతు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ ద్వారా పేదలందరికీ అనేక సంక్షేమ పథకాలను వారి ఇళ్లకు చేర్చడం ద్వారా తమకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ప్రతిపక్షాల కుట్ర వల్ల ఇటువంటి సేవకు మమ్మల్ని దూరం చేయడం చాలా బాధాకరమని, అందుకే రాజీనామా చేసినట్లు తెలిపారు. కె.కె.రాజుకు మద్దతుగా ప్రచారం చేసి ఆయనను ఎమ్మెల్యేగా, జగన్‌ను రెండోమారు ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామన్నారు. కె.కె.రాజు మాట్లాడుతూ జూన్ 4వ తేదీ తరువాత మళ్లీ వైఎస్సార్‌సీపీ విజయ ఢంకా మోగిస్తుందని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండో సారి సీఎం కావడం ఖాయమన్నారు. వలంటీర్లకు మంచి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 43వ వార్డు కార్పొరేటర్ పి.ఉషశ్రీ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం


గౌరీమహేష్

మర్రిపాలెం: ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా.. భీశెట్టి వెంకట గౌరీమహేష్ అనే వ్యక్తి కంచరపాలెం దుర్గానగర్‌లో కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. నగరంలోని ఓ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఈ నెల 15వ తేదీ సోమవారం మధ్యాహ్నం నగదు విత్‌డ్రా చేయడానికని ఏటీఎంకు వెళ్లి తిరిగి రాలేదు. కొడుకు కనిపించకపోవడంతో అతడి తల్లి వెంకటలక్ష్మి అంతటా వెతికారు. ఫలితం లేకపోవడంతో కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహేష్‌కు ఈ నెల 21న వివాహం కానుందని, గతంలో పెళ్లయి, వారు విడిపోయి విడాకులు కూడా తీసుకున్నారని పోలీసులు తెలిపారు. మహేష్ ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సీఐ ఎస్.భాస్కరరావు నేతృత్వంలో కేసు దర్యాప్తు చేపట్టారు.

బంగారం, వెండి చోరీపై ఫిర్యాదు

మర్రిపాలెం: ఓ ఇంట్లో బంగారం, వెండి చోరీ జరిగిన ఘటన కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. క్రైం పోలీసులు తెలిపిన వివరాలిలా.. కంచరపాలెం తుమ్మడిపాలెంలో నివసిస్తున్న పితాని నరసింగరావు స్థానికంగా లేబర్ కాంట్రాక్ట్ పనులు చేస్తుంటాడు. ఈ క్రమంలో గత నెల 29న సాయంత్రం ఇంటికి తాళం వేసి గాజువాకలో నివసిస్తున్న పెద్ద కుమార్తె ఇంటికి వెళ్లారు. తిరిగి అదేరోజు రాత్రి ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగలగొట్టి, బీరువా తాళం తెరచి ఉంది. వెంటనే కంచరపాలెం క్రైం పోలీసులకు సమాచారం అందించారు. బీరువాలో ఉన్న ఎనిమిదిన్నర తులాల బంగారం, మూడు తులాల వెండి, ఓ సెల్‌ఫోన్ చోరీకి గురయ్యాయని ఫిర్యాదు చేశారు. క్రైం సీఐ శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు రాములోరి కల్యాణం


ప్రత్యేక అలంకరణలో సీతారాములు

సీతమ్మధార: జీవీఎంసీ 14, 24 వార్డుల్లోని పలు ఆలయాల్లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణం నిర్వహించనున్నారు. సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్‌లోని మహాగణపతి, ప్రసన్న వేంకటేశ్వర స్వామి, అయ్యప్ప, షిర్డీసాయిబాబా దేవాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు ప్రధాన అర్చకులు రాజాస్వామి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహోత్సవం జరుగుతుంది.

- సీతమ్మధార క్షత్రియ కల్యాణ మండపంలో ఉదయం 11.06 గంటలకు రాములోరి కల్యాణం, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి వేదిక వద్ద ప్రసాద వితరణ నిర్వహిస్తారు.
- నక్కవానిపాలెం రామాలయం వీధిలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు సీతారాముల కల్యాణం జరుగుతుంది.
- ఏఎస్సార్ నగర్‌లోని 108 అడుగుల అభయాంజనేయ స్వామి ఆలయంలో ఉదయం 10 గంటలకు సీతారామ కల్యాణం నిర్వహిస్తున్నట్లు శ్రీరామ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు విద్యార్థులచే శ్రీరామ కీర్తనలు, సాయంత్రం 4 గంటలకు స్వామివారి పల్లకీ సేవ, సాయంత్రం 5 గంటలకు పట్టాభిషేకం చేస్తామన్నారు. తొలిసారిగా యువతీ, యువకులు సీతారాముల కల్యాణం జరుపుతున్నట్లు చెప్పారు.
- గాంధీనగర్‌లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో రాములోరి కల్యాణం చేస్తున్నట్లు నిర్వాహకుడు నాగేశ్వరరావు తెలిపారు.

శ్రీరామనవమికి ఆలయాలు సిద్ధం

మురళీనగర్: మురళీనగర్ పరిసరాల్లోని వివిధ ఆలయాల్లో శ్రీరామ నవమి వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మురళీనగర్ రామాలయం, పట్టాభిరెడ్డితోట దాసాంజనేయస్వామి ఆలయాల్లో భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. ప్రతి ఏడాది దాసాంజనేయస్వామి ఆలయాన్ని ఆనుకుని ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి సీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. మురళీనగర్ రామాలయంలో ఉత్సవాల నిర్వహణకు పూజా సామగ్రిని సిద్ధం చేశారు. పట్టాభిరెడ్డితోటలోని వానప్రస్థ వృద్ధాశ్రమంలో ఉదయం కల్యాణం నిర్వహించి మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశామని ఆశ్రమ నిర్వాహకుడు ఆర్.శ్రీనివాసు తెలిపారు.


- కప్పరాడ ఎన్‌జీజీవోస్ కాలనీలోని వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ తెలిపారు. ఉదయం స్వామికి ప్రత్యేక అర్చన అనంతరం విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఉదయం 9 గంటలకు సీతారాములు కల్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తామని, భక్తులు దర్శించుకోవాలని ఈవో కోరారు.

వైభవంగా తిరుమంజన సేవ


తిరుమంజన సేవలో ఉత్సవమూర్తులు

సీతంపేట: లలితానగర్ శ్రీలలితా పీఠంలో సీతారాముల కల్యాణ మహోత్సవం మంగళవారం వైభవంగా ప్రారంభమైంది. ఉదయం గోపూజ, సర్వ దేవతా విశ్వక్సేన ఆరాధన జరిపారు. అనంతరం సీతారాముల ఉత్సవమూర్తులకు తిరుమంజన సేవ నిర్వహించారు. స్వామిని పెళ్లికొడుకుని చేయడం, పసుపు దంచడం, తలంబ్రాలు కలపడం చేశారు. సాయంత్రం పండితుల వేదమంత్రాల మధ్య కల్యాణ మహోత్సవానికి అంకురార్పణ చేపట్టారు. బుధవారం ఉదయం 9 గంటలకు పీఠం దర్బారు హాల్లో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ తెలిపారు.

వైఎస్సార్‌సీపీలోకి జనసేన నాయకులు


వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

కంచరపాలెం: జనసేన పార్టీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి సుమారు 80 మంది నాయకులు, కార్యకర్తలు, మహిళలు చేరారు. జీవీఎంసీ 47వ వార్డులోని న్యూ బాపూజీ నగర్ గాయత్రి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో వీరికి వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్ చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చూసి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు జనసేన నాయకులు పండుబాబు, భీమా, లక్ష్మి తదితరులు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, కార్పొరేటర్ కె.కామేశ్వరి, జేసీఎస్ మండల కన్వీనర్ వసంతల అప్పారావు, సుకుమార్, సురేష్, విజయ్, రాఘవులు, ఎన్.సింహా, సాయి, వల్లి, బుల్లిబాబు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు


ఉత్తర ఆర్వో అఖిల

సీతమ్మధార: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 18 నుంచి 23 వరకు అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉత్తర నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.అఖిల తెలిపారు. మంగళవారం 'సాక్షి'తో ఆమె మాట్లాడుతూ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని, ఈ ప్రక్రియకు తగు ఏర్పాట్లు చేశామన్నారు. ఒక అభ్యర్థి రూ.10 వేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం రాయితీతో రూ.5 వేలు డిపాజిట్ కట్టాలని చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే ప్రతి ఒక్కరూ నాలుగు సెట్లు వేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ సెలవు రోజున నామినేషన్లు స్వీకరించమని పేర్కొన్నారు. ఈ నెల 24న నామినేషన్లు పరిశీలిస్తామని, 29న మధ్యాహ్నం 3 గంటలకు విత్‌డ్రాలు ముగుస్తాయని తెలిపారు. విత్‌డ్రాలు ముగిసినప్పుడు అభ్యర్థులు లేదా వారికి సంబంధించిన వ్యక్తులు రావచ్చన్నారు. నామినేషన్లు వేసేటప్పుడు అభ్యర్థితోపాటు నలుగురికి, మూడు వాహనాలకు అనుమతి ఉంటుందని, వంద మీటర్ల దూరంలో వాటిని నిలిపివేయాలని చెప్పారు. ఇప్పటి వరకు ఉత్తర నియోజకవర్గంలో ఎనిమిది మందికి నామినేషన్ పత్రాలు ఇచ్చినట్లు అఖిల తెలిపారు. సమాచారం, వివరాల కోసం ఎన్నికల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు.

సంక్షేమాభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి


ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కె.కె.రాజు

కంచరపాలెం: వైఎస్సార్‌సీపీ సిద్ధాంతాలు, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు పిలుపునిచ్చారు. జీవీఎంసీ 48వ వార్డు జవహర్‌లాల్ నగర్ కొండవాలు ప్రాంతంలో మంగళవారం జవహర్‌లాల్ నగర్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ చూపారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో విజయ కేతనం ఎగురవేసి రెట్టింపు ఉత్సాహంతో తిరిగి ప్రజా సంక్షేమాన్ని కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చేలా కార్యకర్తలు పనిచేయాలని కె.కె.రాజు కోరారు. కార్యక్రమంలో ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, పార్టీ వార్డు ఇన్‌చార్జి నీలి రవి, జేసీఎస్ కన్వీనర్ వసంతల అప్పారావు, సీనియర్ నాయకుడు కర్రి రామారెడ్డి, ధర్మాల ఆనంద్‌కుమార్, సంఘ సభ్యులు, రాజు, ఈశ్వరరావు, ఎల్లాజీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముత్యమాంబ జాతరకు సిద్ధం



కంచరపాలెం: కంచరపాలెం ముత్యమాంబ అమ్మవారి వార్షిక నవరాత్రి జాతర మహోత్సవాల పోస్టర్‌ను గ్రామాభ్యుదయ సంఘం అధ్యక్ష,కార్యదర్శు లు దాడి సూర్య అప్పారావు, మళ్ల శంకరరావులు ఆవిష్కరించారు. బుధవారం ముత్యమాంబ తొలేళ్ల జాతర ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఘటాల ఊరేగింపు, పుట్టబంగారం ఆలయం వద్ద పూజాదికాలు జరపనున్నారు. గురువారం ప్రధాన జాతర నిర్వహిస్తామని, ఈనెల 25ను అమ్మవారి మారువారం జాతర, అన్నదానం నిర్వహించనున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు. కార్యక్రమంలో భీశెట్టి శ్రీనివాసరావు, శరకం శ్రీనివాసరావు, పాలమరశెట్టి ఉమారమేష్, దాడి వెంకటరావు, కాళ్ల శ్రీనివాసరావు, పెంటకోట నర్సింగరావు, పాలక వర్గ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
వైజాగ్ నార్త్
8309817091